సగం మందే డాక్టర్లు!

- హుజూరాబాద్ దవాఖానలో వైద్యుల కొరత
- తగ్గిన ఓపీ, సర్జరీ సేవలు
- ఇబ్బందులు పడుతున్న రోగులు

హుజూరాబాద్ ఏరియా దవాఖాన

కేసీఆర్ పాలనలో రోగులకు మెరుగైన వైద్య సేవలందించిన హుజూరాబాద్ ప్రభుత్వ దవాఖానలో ఇప్పుడు వైద్యుల కొరత ఏర్పడింది. 26 మంది డాక్టర్లతో ఒకప్పుడు పూర్తిస్థాయి వైద్య సేవలు అందగా, ప్రస్తుతం సగం మందే ఉండడంతో ఓపీ, సర్జరీలు తగ్గిపోయాయి. దీంతో రోగులు ఇబ్బందులు పడాల్సి వస్తున్నది.

హుజూరాబాద్ రూరల్, అగస్టు 5: తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం హుజూరాబాద్ 30 పడుకల దవాఖానను పంద పడకలకు అప్‌గ్రేడ్ చేసి అందుకు తగినట్టుగా సౌకర్యాలు కల్పించింది. గతంలో ఆరుగురు ప్రత్యేక స్త్రీ వైద్య నిపుణులు, ఇద్దరు ఎముకల వైద్యులు, ఒక జనరల్ ఫిజీషియన్, ఐదుగురు మత్తు వైద్యులు, నలుగురు పిల్లల వైద్యులు, ఒక చెవి, ముక్కు, గొంతు డాక్టర్, ఒక దంత డాక్టర్, ఒక సర్జన్, ఒక ఆయూష్, ఇద్దరు రేడియాలజిస్టులు, ఇద్దరు ఎంబీబీఎస్ వైద్యుల చొప్పున మొత్తం 26 మంది విధులు నిర్వర్తించేది. అయితే, కొన్ని రోజుల కిందట ఆరుగురు వైద్యులను బదిలీ చేసి వారి స్థానంలో ముగ్గురినే నియమించారు. మరో పది మంది కాంట్రాక్ట్ వైద్యులు రాజీనామా చేసి వెళ్లిపోయారు.

తగ్గిన ఓపీ, సర్జరీ సేవలు

వైద్యులు లేకపోవడంతో ఓపీ, సర్జరీలు తగ్గాయి. గతంలో ఆరుగురు ప్రత్యేక స్త్రీ వైద్య నిపుణులు ఉండగా, అందులో ఇద్దరు బదిలీ అయ్యారు. మరొకరు మెటర్నటీ లీవ్‌లో ఉన్నారు. మరో ఇద్దరు కాంట్రాక్టు వైద్యులు రాకపోవడంతో ప్రస్తుతం కరీంనగర్ నుంచి వచ్చిన డాక్టర్ నిచ్చల మాత్రమే సేవ లందిస్తున్నారు. జనరల్ సివిల్ సర్జన్, ఆర్థోపెడిక్, ఈఎంటీ, వైద్యులు అందరూ బదిలీ అయ్యారు. వారి స్థానంలో ఎవరూ రాకపోవడంతో రోగులకు సేవలందక ప్రైవేటు దవాఖానలను ఆశ్రయిస్తున్నారు .మత్తు వైద్యుడు ఒక్కరు మాత్రమే ఉన్నారు. జిల్లా మంత్రి స్పందించి హుజూరాబాద్ ప్రాంతీయ దవాఖానకు తగినంత వైద్యులను నియమించి రోగులకు వైద్యసేవలందించాలని కోరుతున్నారు.

వేములవాడలో బ్రేక్ దర్శనం

ప్రారంభించిన విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, ఆగస్టు 5: శ్రావణమాసం భక్తుల సౌకర్యార్థం వేములవాడ రాజన్న ఆలయంలో బ్రేక్ దర్శనం అందుబాటులోకి తెచ్చారు. ఎంట్రీ టికెట్ ఒకరికి ₹300 ధర నిర్ణయించి, రోజులో ఉదయం, సాయంత్రం గంట చొప్పున ప్రత్యేక దర్శనానికి అవకాశం కల్పించారు. ఈ దర్శన సేవను సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజన్న ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, అన్నివిధాలా తీర్చిదిద్దుతామని చెప్పారు. అంతకు ముందు వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అద్దాలమండపంలో అర్చకులు వేదమంత్రాలమధ్య ఆశీర్వచనం చేయగా, ఆలయ ఈవో వినోద్‌రెడ్డి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. వారి వెంట ఆలయ అధికారులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

గర్శకుర్తిలో అర్ధనగ్నంగా నిరసన తెలుపుతున్న కార్మికులు

నేతన్నల అర్ధనగ్న ప్రదర్శన

గంగాధర, ఆగస్టు 5 : వస్త్ర పరిశ్రమకు ప్రభుత్వం ఆర్డర్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండలంలోని గర్శకుర్తి పవర్ లూమ్ కార్మికులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా సోమవారం 12వ రోజు అర్ధనగ్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వస్త్రోత్పత్తి నిలిచిపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు వాపోయారు. చేనేతను నమ్ముకున్న తమ కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వస్త్రోత్పత్తి ఆర్డర్లు ఇప్పించి ఆదుకోవాలని కోరారు.

పెండింగ్ బిల్లులు చెల్లించండి

మాజీ సర్పంచ్‌ల డిమాండ్ • ఎంపీడీవో ఆఫీస్ ఎదుట నిరసన

గొల్లపల్లి, అగస్టు 5 : గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు బకాయి ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని కోరుతూ మాజీ సర్పంచ్‌లు సోమవారం గొల్లపల్లి ఎంపీడీవో కార్యాలయం ఎదుట కూర్చుని నరసన తెలిపారు. అంతకు ముందు సూపరింటెండెంట్ రవీందర్‌రావుకు వనతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము చేసిన పనులకు రావాల్సిన బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మ కుటుంబాలను ఆదుకోవాలని వారు ఆ వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్‌లు నేరెల్ల గంగారెడ్డి, ఎరవేణి రమేష్, అలిశెట్టి రవీందర్, శ్యాం, శంకరయ్య, హన్మంతరెడ్డి, నగేశ్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న సర్పంచ్‌లు

నోట్లో మట్టి పోసి.. ఒంటికి నింపంటించి

- పూడూర్‌లో యువకుడి దారుణ హత్య
- నిందితులను కఠినంగా శిక్షించాలని బంధువుల రాస్తారోకో

రాజశేఖర్‌గౌడ్ (ఫైల్)

కొడిమ్యాల, ఆగస్టు 5 : నోట్లో మట్టి పోసి.. ఒంటిపై పెట్రోల్ పోసి నింపంటించి ఓ యువకుడిని దారుణంగా హత్య చేశారు. కొడిమ్యాల మండలం పూడూర్ గ్రామ బీరప్ప ఆలయ సమీపంలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఈ ఘటన సంచలనం సృష్టించింది. మల్యాల సీఐ నీలం రవి వివరాల ప్రకారం.. పూడూర్‌కు చెందిన కందుల రమేశ్‌కు ముగ్గురు కొడుకులు కాగా, పెద్ద కొడుకు రాజశేఖర్(30) చెప్యాల ఎక్స్‌రోడ్డు వద్ద బైక్ మెకానిక్ షాపు నిర్వహిస్తున్నాడు. కాగా, సోమవారం ఉదయం పూడూర్‌లోని బీరప్ప దేవాలయం వద్ద అతని మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వారు వచ్చి ఘటనా స్థలాన్ని పరిశీలించగా రాజశేఖర్ శరీరంపై షర్టు లేదు. నోట్లో మట్టి నింపి ఉండగా, ఒంటిపై పెట్రోలు పోసి కాల్చినట్టు, తలకు బలమైన గాయమైనట్టు గుర్తించారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ పరిశీలించి వివరాలు సేకరించారు. గుర్తు తెలియని వ్యక్తులు రాజశేఖర్‌గౌడ్ స్కూటీలో నుంచి పెట్రోలు తీసి అతని ఒంటిపైనే పోసి నిప్పంటించి హత్య చేసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటనా స్థలాన్ని జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ పరిశీలించారు. రాజశేఖర్ తండ్రి రమేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నీలం రవి, ఎస్ఐ సందీప్ తెలిపారు. కాగా, పోలీసుల అదుపులో ఇద్దరు నిందితులు ఉన్నట్లు తెలిసింది. అయితే రాజశేఖర్‌ను హత్య చేసిన నిందితుల పేర్లు వెల్లడించి, కఠినంగా శిక్షించాలని అతని బంధువులు పూడూర్‌లోని జగిత్యాల–కరీంనగర్ ప్రధాన రహదారిపై సోమవారం మధ్యాహ్నం రాస్తారోకో చేశారు. దీంతో కిలోమీటర్ మేర వాహనాలు నిలిచిపోవడంతో మల్యాల సీఐ నీలం రవి, ఎస్ఐ సందీప్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. సాక్ష్యాలు బలంగా ఉన్నాయని, నిందితులకు కఠిన శిక్షపడేలా చూస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు.

BLOCKBUSTER నేడే చూడండి
శివం భజే
సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ -11.00, 2.00, 6.00, 9.00
జగదాంబ - ఘట్‌కేసర్
సాయిరామ్ - మల్కాజ్‌గిరి
విజేత 70 ఎ/సి-బోరబండ
శ్రీదేవి 70 ఎ/సి-చిలకగూడ
రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్
సుష్మ ఎ/సి - వనస్థలిపురం
వైజయంతి ఎ/సి-నాచారం
సంతోష్ ఎ/సి - ఇబ్రహింపట్నం
రాజధాని 70 - బిల్‌సుఖ్‌నగర్
సెన్సేషన్ ఎ/సి- ఖైరతాబాద్
సూపర్ ఎ/సి-బాలాపూర్
శివరంజని ఎ/సి - ఇస్నాపూర్
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి
శ్రీరమణ 70 - అంబర్‌పేట్
బిఆర్ హైటెక్ ఎ/సి - మాదాపూర్
స్వప్న 35 ఎ/సి- కాటేదాన్
శ్రీరాములు - అంబర్‌పేట్
తాక్కూరి ఎ/సి - ఇసిఐఎల్
లక్ష్మి 70 ఎ/సి-శంషాబాద్
అంజలి ఎ/సి - సికింద్రాబాద్
SVC సంగీత-ఆర్‌సిపురం
అలంకార్ ఎ/సి-లంగర్‌హౌస్
శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్
వెంకటరమణ - కాచిగూడ
శ్రీకృష్ణ 70 ఎ/సి-ఉప్పల్
భుజంగ 70 ఎ/సి - జీడిమెట్ల
రాఘవేంద్ర - బీబీనగర్
సాయిరంగ ఎ/సి-మియాపూర్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పీవీఆర్ - ఎర్రమంజిల్
PVR పీవీఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టిజ్ ప్రైమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్-గచ్చిబౌలి
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
INOX ఎం.పి.మాల్- కాచిగూడ
INOX సత్యనెక్లిస్ మాల్ - కవాడిగూడ
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
ఎఎఎ - అమీర్‌పేట్
Cinépolis లులు మాల్- కూకట్‌పల్లి
Cinépolis CCPL- మల్కాజ్‌గిరి
Cinépolis డి.ఎస్.ఎల్-ఉప్పల్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
MOVIETIME ప్లాటినమ్-అమీర్‌పేట్
MOVIETIME ప్రైమాల్-సనత్‌నగర్
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి
Cinépolis సుధ ఎ/సి - శాలిబండ
మీరజ్ సినిమాస్ - బిల్‌సుఖ్‌నగర్
మీరజ్ సినిమాస్ - ఐడిఎల్
మీరజ్ సినిమాస్ - చందానగర్
రాఘవేంద్ర- మల్కాజ్‌గిరి
లక్ష్మీసరసింహ- మియాపూర్
సినీ స్క్వేర్ -ఉప్పల్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి- ఎల్‌బినగర్
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
అపర్ణ సినీమాస్- నల్లగండ్ల
ఎఎంబి ఎ/సి -గచ్చిబౌలి
సినీస్క్వేర్ ఎ/సి - కొంపల్లి
ఎంక్యూబ్- అత్తాపూర్
సినీమార్ట్- ఆర్.సి.పురం
శివగంగ - బిల్‌సుఖ్‌నగర్
ఏషియన్‌రాధిక- కాప్రా
ప్రసాద్- ఎన్.టి.ఆర్.గార్డెన్స్
జెపి ఎ/సి - చందానగర్
విజయలక్ష్మి- ఎల్‌బినగర్
ఎం.జె.ఆర్ - నారపల్లి
షా కాంప్లెక్స్ - చింతల్
GPR జిపిఆర్- కూకట్‌పల్లి
వరంగల్ జిల్లా
వెంకట్రామ ఎ/సి - వరంగల్
పీవీఆర్ యస్2 - వరంగల్
అశోక 70 ఎ/సి - హన్మకొండ
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
లక్ష్మి ఎ/సి - మహబూబాబాద్
SVC దేవి ఎ/సి - జనగాం
కాకతీయ ఎ/సి - పరకాల
శాంతి ఎ/సి - మరిపెడ
బాలాజీ ఎ/సి - ములుగు
రామకృష్ణ 70 ఎ/సి - తొర్రూర్
జయశ్రీ 70 ఎ/సి - నర్సంపేట్
భారతీయ ఎ/సి - వర్ధన్నపేట్
ఖమ్మం జిల్లా
వినోద్ ఎ/సి - ఖమ్మం
పరమేశ్వరి ఎ/సి - కొత్తగూడెం
లలిత 70 ఎ/సి - ఇల్లందు
ఎఎంఆర్ విజయభాస్కర్ - భద్రాచలం
పీతారామ ఎ/సి - మణుగూర్
శాంతి 70 ఎ/సి - మధిర
శాంతి ఎ/సి - పాల్వంచ
సాయిబాలాజీ - సత్తుపల్లి
లక్ష్మీశ్రీనివాస - అశ్వరావుపేట
వాసవి 70 ఎ/సి - వైరా
కరీంనగర్ జిల్లా
వెంకటేశ్వర ఎ/సి - కరీంనగర్
ఆర్ఆర్ శ్రీనివాస - కరీంనగర్
SVC ప్రతిమా - కరీంనగర్
ఊర్వశి ఎ/సి - గోదావరిఖని
శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
నటరాజ్ 70 ఎ/సి - సిరిసిల్ల
సంగీత ఎ/సి - పెద్దపల్లి
సాయికృష్ణ ఎ/సి - మెట్‌పల్లి
కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల
నిజామాబాద్ జిల్లా
పీవీఆర్ వేణు - నిజామాబాద్
గీతా ఉషాప్రసాద్ - నిజామ